క్లుప్తంగా

69 మంది ఆదిత్య విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక

టెక్కలి: చెన్నై కేంద్రంగా కేవైబీ మోటార్ సైకిల్ సస్పెన్షన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన 69 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ విషయాన్ని కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈసీఈ, ట్రిపుల్ఈ, మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తి చేసినవారు ఉద్యోగాలకు ఎంపికైనట్టు చెప్పారు.

డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

టెక్కలి: టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ టి.గోవిందమ్మ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. బీఏ, బీకాం, బీఎస్సీ తదితర కోర్సుల్లో ప్రవేశాల్లో చేరేందుకు ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు కళాశాల పని వేళల్లో సంప్రదించాలని సూచించారు.

నువ్వలరేవులో నవమి సందడి


ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

వజ్రపుకొత్తూరు రూరల్: జిల్లాలో అతి పెద్ద మత్స్యకార గ్రామమైన నువ్వలరేవులో భక్తిశ్రద్ధలతో శ్రీరామ నవమి మహోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా టక్కులమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే అమ్మవారుల వేషధారణ బొమ్మలతో గారడీతో ఊరేగారు. ఈ ఉత్సవాలు చూసేందుకు పరిసర ప్రాంతాల నుంచి ప్రజలు రావడంతో గ్రామం జన సంద్రంగా మారింది. ఉత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలు చూపరులను ఆకట్టుకున్నాయి.

'ఐక్యంగా ఉంటూ విజయాన్ని అందుకుందాం'


దుర్యోధనరెడ్డితో కలిసి వెళ్తున్న సాయిరాజ్


ఇచ్ఛాపురం రూరల్: అందరం ఐక్యంగా ఉంటూ రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ జెండాను నియోజకవర్గంలో ఎగురవేద్దామని మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ అన్నారు. తేలుకుంచి మాజీ సర్పంచ్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు మద్ది దుర్యోధనరెడ్డి, వారి అనుచరులను సోమవారం సాయిరాజ్ కలిశారు. పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ముందడుగు వేస్తామని దుర్యోధనరెడ్డి తదితరులు అన్నారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు పాతిర్ల రాజశేఖరెడ్డి, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దక్కత నూకయ్యరెడ్డి, లోపింటి దీనబందురెడ్డి, కాళ్ల నారాయణ, బోరుబద్ర పాపయ్య ఉన్నారు.

ప్రతిఒక్కరూ ఓటేసేలా చూడాలి


సిబ్బందితో సమీక్షిస్తున్న సుదర్శన్ దొర

కంచిలి: అర్హులందరూ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రోత్సహించాలని ఇచ్ఛాపురం నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి.సుదర్శన్ దొర అన్నారు. కంచిలి మండలంలో సోమవారం పర్యటించారు. పోలింగ్ కేంద్రాలకు రాలేని దివ్యాంగులు, 80 ఏళ్లు వయస్సు కలిగిన ఓటర్ల జాబితాలను పోలింగ్ స్టేషన్లవారీగా పరిశీలించారు. దీనిపై క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను అధ్యయనం చేశారు. అదేవిధంగా మండలంలో గల సెక్టార్ అధికారులు, బీఎల్ఓలతో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిప్యూటీ తహసీల్దార్ డి.సంతోష్, ఎంఈవోలు ఎస్.శివరాంప్రసాద్, కె.చిట్టిబాబు, వ్యవసాయాధికారి బి.ధనుంజయ ఉన్నారు.

పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికాలు సిద్ధం చేయాలి


మాట్లాడుతున్న రిసోర్స్‌పర్సన్ సమీర్

ఇచ్ఛాపురం రూరల్: పంచాయతీల అభివృద్ధి కోసం 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా పంచాయతీరాజ్ శాఖ రిసోర్స్‌పర్సన్ సమీర్ అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్‌లతో నిర్వహించిన ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంలో పలు సూచనలు చేశారు. పంచాయతీల్లో 15 ఆర్థిక సంఘ నిధులతో 15 శాతం తాగునీరు, 15 శాతం పారిశుద్ధ్యం, 15 శాతం విద్యుత్, 10 శాతం రహదారులు, 30–40 శాతం ఇతర పనులకు నిధులు వెచ్చించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అదే విధంగా సాధారణ నిధులు ఖర్చు చేసేందుకు వారం రోజుల్లో ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో వై.వి.రాజేంద్రప్రసాద్, ఈవోపీఆర్డీ కె.వి.ఎ.సత్యన్నారాయణ, ఎంఓటీ అబ్దుల్ పాల్గొన్నారు.

సంక్షేమ రథసారథికి పట్టంకట్టాలి


వజ్రపుకొత్తూరు: రెయ్యిపాడులో మంత్రికి హారతులు పడుతున్న మహిళలు


కంచిలి: జలంత్రకోటలో ప్రచారం చేస్తున్న పిరియా విజయ

- ఎన్నికల ప్రచారంలో మంత్రి సీదిరి అప్పలరాజు

వజ్రపుకొత్తూరు: సంక్షేమ రథసారథి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని పలాస నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు కోరారు. కొండవూరు, తేరపల్లి, రెయ్యిపాడు,పల్లిపూరు, పూండిపేట గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆయా గ్రామాల ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఓ పక్క వడగాడ్పులు, మండుటెండలో ఎన్నికల ప్రచారం ఇంటింటా సాగింది. కొండవూరులో సర్పంచ్ కొల్లి భాస్కరరావు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు ఇప్పిలి అప్పన్న ఆధ్వర్యంలో మంత్రి మాట్లాడారు. గ్రామానికి సుమారు రూ.80 లక్షలతో రహదారి నిర్మాణంలో పాటు పాఠశాలలు అభివృద్ధి చేసినట్టు చెప్పారు. మీరందరినీ ఐదుళ్లపాటు గుండెల్లో పెట్టుకుని చూశానని.. ఇప్పుడు మళ్లీ మీ అందరి ముందుకు వచ్చి ఓట్లు అభ్యర్థిస్తున్నానన్నారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రెయ్యిపాడు, తేరపల్లి గ్రామాల్లో సర్పంచ్ బత్సల ధర్మారావు, క్లస్టర్ ఇన్‌చార్జి మద్దిల హరినారాయణ, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాలిన శ్రీనివాసరావు, పార్టీ సీనియర్ నాయకులు హనుమంతు వెంకటరావు దొర, మండల పార్టీ అధ్యక్షుడు పి.గురయ్యనాయుడు, మద్దివల హరినారాయణ, మరడ భాస్కరరావు, క్లస్టర్ ఇన్‌చార్జి దున్న బాలరాజు, తమ్మినేని శాంతారావు, మామిడి భాస్కరరావు, ఉప్పాడ ఉపేంద్ర పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లేసి ఆశీర్వదించండి: పిరియా విజయ

కంచిలి: మే 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతీ ఓటరు తమకు కేటాయించిన రెండు ఓట్లను అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలకు ఫ్యాన్ గుర్తుపై వేసి ఆశీర్వదించాలని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ కోరారు. జలంత్రకోట పంచాయతీ గ్రామాల్లో ఆమె ఇంటింటా ప్రచారాన్ని చేపట్టారు. ఓటర్లతో నేరుగా మాట్లాడారు. రాష్ట్రంలో ఐదేళ్లపాటు జనరంజకమైన పాలన అందించిన జగనన్నకు మరోసారి అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు. జగనన్న పాలనలోనే అన్ని వర్గాలు సుఖసంతోషాలతో ఉన్నాయని, ఇటువంటి ముఖ్యమంత్రి మళ్లీ కావాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, ఇప్పిలి కృష్ణారావు, కొల్లి ఈశ్వరరావు, పలికల జయరాం, ఎంపీటీసీ సభ్యురాలు భాగ్యవతి పండా, జామి జయ, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు యారడి ఆనందరావు, మాజీ సర్పంచ్‌లు రమేష్ గాడో, కాయిరా గాడో, సుర్జిత్ గాడో పాల్గొన్నారు.


సోంపేటలో నాయకులతో కలిసి ప్రచారం చేస్తున్న పిరియా విజయ

సంక్షేమ ప్రభుత్వానికి పట్టంకట్టండి

సోంపేట: రాష్ట్రంలో ఐదు సంవత్సరాలు సుపరిపాలన అందజేసిన ప్రజా సంక్షేమప్రభుత్వానికి పట్టం కట్టాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ అన్నారు. సోంపేటలో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, జెడ్పీటీసీ సభ్యుడు తడక యశోదతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను చేరువ చేసిన ముఖ్యమంత్రి జగన్‌కు అండగా నిలవాలని కోరారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ మడ్డు రాజారావు, ఏఎంసీ చైర్మన్ బతకల మోహనరావు, మండల పార్టీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, సర్పంచ్‌లు నగిరి ప్రభావతి, తడక జోగారావు, వైస్ ఎంపీపీ రేగు ప్రేమ, ఎంపీటీసీ సభ్యులు పొడగు కామేష్, వైశ్యరాజ్ నీలి, సర్ల జానకి, బి.ధర్మరాజు, పార్టీ నాయకులు మాఝీల మంజు, కొంచాడ నెహ్రూ, జక్కం ఉదయ్ కుమార్, కోట్న శ్రీను, మల్ల వెంకటరమణ పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటేయండి

ఇచ్ఛాపురం: వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ ఐదేళ్ల పాలనను చూసి రానున్న ఎన్నికల్లో ఓటు వేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. పట్టణంలోని 17 వార్డు లాలాపేటలో ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. మున్సిపల్ పాలక సంఘం సభ్యులంతా ఇంటింటికీ వెళ్లి సీఎం జగన్ హయాంలో మున్సిపాలిటీలో జరిగిన అభివృద్ధిని వివరించి ఓట్లను అభ్యర్థించారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య, పార్టీ పట్టణ అధ్యక్షుడు ప్రకాశరావు పట్నాయక్, జేసీఎస్ అధ్యక్షుడు సాలిన డిల్లి, వార్డు కౌన్సిలర్లు టెంక లక్ష్మి, సుగ్గు ప్రేమ్‌కుమార్, పల్లంటి మధుమూర్తి, వి.తేజేశ్వరరావు, చిడిపోతు జగన్నాయకులు, పార్టీ నాయకులు పిలక సంతు, పరపటి కోటిరెడ్డి పాల్గొన్నారు.

టీడీపీని నమ్మవద్దు

ఇచ్ఛాపురం రూరల్: రానున్న ఎన్నికల నేపథ్యంలో టీడీపీ నాయకులు ఇస్తున్న హామీలను ప్రజలు నమ్మవద్దని మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ అన్నారు. సంక్షేమం, అభివృద్ధికి మాత్రమే ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ముచ్చింద్ర పంచాయతీ పరిధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పేదల పక్షాన పోరాటం చేస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మే 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తరుపున ఎమ్మెల్యేగా, ఎంపీగా పోటీ చేస్తున్న పిరియా విజయ, పేరాడ తిలక్‌లను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బోర పుష్ప, మండల పార్టీ అధ్యక్షుడు పాతిర్ల రాజశేఖరరెడ్డి, వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డి, సాడి గురుమూర్తి, చాట్ల తులసీదాస్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆశి పురుషోత్తమరెడ్డి, బతకల మోహన్‌దాస్, లోపింటి దీనబందురెడ్డి, ఇసురు తులసీరామ్, ఇసురు పరుశురాం, బొబ్బిలి దేవరాజ్, బోరుబద్ర పాపయ్య ఉన్నారు.


ఇచ్ఛాపురం రూరల్: బెన్నుగానిపేటలో నాయకులతో కలిసి ప్రచారం చేస్తున్న సాయిరాజ్


ఇచ్ఛాపురం: ప్రచారంలో పిలక రాజలక్ష్మి, ఉలాల భారతిదివ్య తదితరులు

19న దువ్వాడ నామినేషన్

- వైఎస్సార్‌సీపీ శ్రేణులు భారీగా తరలిరావాలని శ్రీనివాస్ పిలుపు

టెక్కలి: ఈ నెల 19వ తేదీ టెక్కలి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేయనున్నట్టు దువ్వాడ శ్రీనివాస్ వెల్లడించారు. నామినేషన్ రోజున భారీగా ప్రజలు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు తరలిరావడం ద్వారా టీడీపీ నాయకుల్లో వణుకుపుట్టాలని ఆయన అన్నారు. సోమవారం తన కార్యాలయంలో నాయకులతో ముందస్తు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 19వ తేదీన ఉదయం పది గంటలకు నియోజకవర్గంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలంతా టెక్కలిలోని వైఎస్సార్ జంక్షన్ వద్దకు చేరుకోవాలని సూచించారు. అక్కడ నుంచి అంబేడ్కర్ జంక్షన్ వరకు ర్యాలీగా వెళ్లి అనంతరం ప్రజలు, కార్యకర్తలనుద్దేశించి సభను నిర్వహిస్తామని చెప్పారు. ఈ నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసే విధంగా నాలుగు మండలాల నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని దువ్వాడ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కె.అజయ్, పట్టణ అధ్యక్షుడు టి.కిరణ్, పీఏసీఎస్ చైర్పర్సన్ సత్తారు సత్యం, వైస్ ఎంపీపీ ఎం.కిశోర్, నాయకులు చింతాడ గణపతి, జి.గురునాథ్ యాదవ్, పి.చంటి, ధవళ కృష్ణ, బి.తులసీరావు, జేసీఎస్ ఇన్‌చార్జి ఎస్.మోహన్, ఎన్.సాబతో, కె.సూర్యం, పి.హేమలత, ఆదినారాయణరెడ్డి, బాలకృష్ణ, మురళీ, ఉదయ్, జయమోహన్, శ్రీధర్‌రెడ్డి, కూర్మారావు, సోమేష్, ధనుంజయ్, రవికుమార్ గాంధీ, రాకేష్, రాంబాబు, మదీన్, కార్తీక్, రాజేష్, లోకేష్, విశ్వనాథం, లక్ష్మీపతి, ఎం.భాస్కర్, వర్తక సంఘం అధ్యక్షుడు వి.గోవిందరాజు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న దువ్వాడ శ్రీనివాస్

టీడీపీకి పలువురు గుడ్‌బై

కంచిలి: జలంత్రకోట, బూరగాం గ్రామాలకు చెందిన పలువురు టీడీపీ కార్యకర్తలు ఆ పార్టీకి గుడ్‌బై చెప్పి వైఎస్సార్‌సీపీలో సోమవారం చేరారు. వీరిని స్థానిక ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షిలు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం జగన్ పరిపాలనకు ఆకర్షితులమై వైఎస్సార్‌సీపీలో చేరినట్లు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో మధుపురం గ్రామానికి చెందిన డొక్కరి యాదవయ్య, చొట్రాయిపురం గ్రామానికి చెందిన డొక్కరి కుమార్, కర్రి సుందర్‌రావు, బూరగాం గ్రామానికి చెందిన ఈగల పాపారావు తదితరులు ఉన్నారు. పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మడి రామదాసు, పార్టీ నేతలు దుర్గాసి ధర్మారావు, మడ్డు వెంకటరావు, అలీ ఉన్నారు.


పార్టీలో చేరిన వారికి కండువాలు వేస్తున్న నాయకులు

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన


కాశీబుగ్గలో నీటితో విన్యాసాలు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

కాశీబుగ్గ/టెక్కలి రూరల్/సోంపేట/కోటబొమ్మాళి: అగ్నిమాపక వారోత్సవాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా అగ్నిప్రమాదాలు సంభవించే సమయంలో తీసుకోవాల్సిన నివారణ చర్యలపై సిబ్బంది సోమవారం అవగాహన కల్పించారు. పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి కేటీరోడ్డులో స్వామివివేకానంద విగ్రహం వద్ద నీటితో అగ్నిమాపక సిబ్బంది చేసిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. అలాగే టెక్కలి ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో అగ్నిమాపక సిబ్బంది అగ్ని ప్రమాదాలపై సిబ్బంది అవగాహన కల్పించారు. ఎస్ఎఫ్ఓ మల్లేశ్వరరావు, సిబ్బంది దుర్గారావు, బాలాజీ, రాజు పాల్గొన్నారు. సోంపేట ఆర్టీసీ బస్టాండు వద్ద కూడా అగ్నిప్రమాదాలు జరిగేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై సిబ్బంది అవగాహన కల్పించారు. అనంతరం కరపత్రాలు పంపిణీ చేశారు. అగ్నిమాపకశాఖాధికారి ఎస్.మోహనరావు, సిబ్బంది ఉన్నారు. కోటబొమ్మాళి–కొత్తపేట బస్టాండ్ ఆవరణలో స్థానిక అగ్నిమాపక అధికారి పి.ఆర్.రెడ్డి అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు.


సీఎం జగన్‌పై దాడికి నిరసన


టెక్కలి: నల్లబ్యాడ్జీలతో నిరసన తెలియజేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

టెక్కలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన దాడిలో ప్రతిపక్ష నేత చంద్రబాబుతో పాటు జనసేన నాయకుడు పవన్‌కల్యాణ కుట్ర ఉందని ఎమ్మెల్సీ, టెక్కలి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్‌తో పాటు నాయకులంతా మండిపడ్డారు. జగన్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ సోమవారం టెక్కలిలో నాయకులు, కార్యకర్తలంతా నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా దువ్వాడ శ్రీనివాస్ మాట్లాడుతూ.. తమ నాయకుడు వైఎస్ జగన్ నేర్పిన సహనాన్ని పరీక్షించే విధంగా తమను చంద్రబాబు, పవన్‌లు రెచ్చగొట్టవద్దని హితవు పలికారు. ప్రజల్లో వైఎస్ జగన్‌కు వస్తున్న ప్రజాదరణ తట్టుకోలేక హత్యాయత్నం చేసేందుకు పెద్దఎత్తున కుట్రలు పన్నారని దువ్వాడ ఆరోపించారు. నిరసన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కె.అజయ్, పట్టణ అధ్యక్షుడు టి.కిరణ్, పీఏసీఎస్ చైర్‌పర్సన్ సత్తారు సత్యం, వైస్ ఎంపీపీ ఎం.కిషోర్, నాయకులు చింతాడ గణపతి, జి.గురునాథ్ యాదవ్, పి.చంటి, ధవళ కృష్ణ, బి.తులసీరావు, జేసీఎస్ ఇన్‌చార్జి ఎస్.మోహన్, ఎన్.సాబతో, కె.సూర్యం, పి.హేమలత, బాలకృష్ణ, మురళీ, ఉదయ్, జయమోహన్, శ్రీధర్‌రెడ్డి, కూర్మారావు, సోమేష్, ధనుంజయ్, రవికుమార్ గాంధీ, రాకేష్, రాంబాబు, మదీన్, కార్తీక్, రాజేష్, లోకేష్, విశ్వనాథం, లక్ష్మీపతి, శ్రీను, బాలకృష్ణ, నగేష్ ఉన్నారు.

నిర్భయంగా ఓటు వేద్దాం

వజ్రపుకొత్తూరు రూరల్ (మందస): ప్రజాస్వామ్య వ్యవస్థలో వజ్రాయుధం లాంటి ఓటును నిర్భయంగా వినియోగించుకుందామని అధికారులు అన్నారు. మందస మండలం గొడ గురింటి గ్రామంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఓటు వినియోగంపై అవగాహన ర్యాలీ ని సోమవారం చేపట్టారు. 'నీ ఓటు..నీ భవిష్యత్' కార్యక్రమం చేపట్టి ఓటు ప్రాధాన్యతను వివరించారు. మందస వెలుగు ఏపీఎం గొడబ ప్రసాదరావు, సీసీలు, వీవోలు, సమైఖ్య సభ్యులు ఉన్నారు.


ర్యాలీ చేస్తున్న దృశ్యం

వైఎస్సార్‌సీపీలోకి పెద్దసాన టీడీపీ కార్యకర్తలు

టెక్కలి: పెద్దసాన పంచాయతీకి చెందిన పలువురు టీడీపీ కార్యకర్తలు సోమవారం టెక్కలిలో ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరారు. తామంతా వైఎస్సార్‌సీపీకి మద్దతుగా దువ్వాడ గెలుపు కోసం పనిచేస్తామని వెల్లడించారు. వీరితో పాటు పార్టీ మండల అధ్యక్షుడు కె.అజయ్, పట్టణ అధ్యక్షుడు టి.కిరణ్, పంచాయతీ నాయకులు లోళ్ల రాంబాబు, ఎంపీటీసీ సభ్యుడు డి.కూర్మారావు, జేసీఎస్ ఇన్‌చార్జి ఎస్.మోహన్, బి.తులసీరావు, మురళీరెడ్డి, పి.వైకుంఠరావు ఉన్నారు.


పార్టీలో చేరిన వారికి కండువాలు వేస్తున్న దువ్వాడ శ్రీనివాస్

సీఎం జగన్‌కు అండగా ఉండండి

- వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు తిలక్, శ్రీనివాస్
- గతంలో చేసిన మంచిని అచ్చెన్నాయుడు చెప్పాలని డిమాండ్


భారీ ర్యాలీ చేస్తున్న పేరాడ తిలక్, దువ్వాడ శ్రీనివాస్

నందిగాం: నవరత్న పథకాలతో ప్రతి ఇంటికీ మేలు చేసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలంతా అండగా నిలవాలని వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి పేరాడ తిలక్, టెక్కలి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ కోరారు. మండలంలోని పెంటూరు చింత పోలమ్మ అమ్మవారి గుడిలో సోమవారం పూజలు చేసిన అనంతరం ప్రచారం ప్రారంభించారు. దీనిలో భాగంగా పెంటూరు అమ్మవారి గుడి నుంచి నందిగాం వరకు భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో తిలక్ మాట్లాడుతూ.. చంద్రబాబు పాలనలో జరిగిన మంచిని, జగనన్న ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి చేకూరిన లబ్ధిని బేరీజు వేసుకొని ఓటు వేయాలని కోరారు. చంద్రబాబు 600 హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చకుండా మోసం చేస్తే జగన్ ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చి ప్రతి కుటుంబానికి అండగా నిలిచారన్నారు. డ్వాక్రా రుణమాఫీ అని మహిళలను, రైతు రుణమాఫీ అని రైతులను, నిరుద్యోగ భృతి అని నిరుద్యోగులను మోసం చేసిన చంద్రబాబు ఇప్పుడు సూపర్‌సిక్స్ అంటే ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. గతంలో మంత్రిగా, ఎమ్మెల్యేగా ఉన్న అచ్చెన్నాయుడు, ఎంపీగా ఉన్న రామ్మోహననాయుడు నందిగాం మండలానికి చేసిన అభివృద్ధి చెప్పి ఓట్లు అడగడానికి రావాలని అన్నారు. సీఎం జగన్ జిల్లాలో వలసలు నివారించాలనే లక్ష్యంతో టెక్కలి నియోజకవర్గంలో మూలపేటలో పోర్టు, రైతులు మూడు పంటలు పండించుకునేందుకు వీలుగా ఆఫ్‌షోర్ రిజర్వాయర్, రైతులకు అదనపు ఆదాయం సమకూర్చేలా విత్తనోత్పత్తి కేంద్రం, వంటి శాశ్వత పనులు చేశారని గుర్తు చేశారు. జగన్‌పై రాయితో దాడి చేయించి అంతం చేయాలని చూసే వారికి ఓటుతో అంతం చేయాలని పిలుపునిచ్చారు.


బహిరంగసభలో మాట్లాడుతున్న తిలక్, శ్రీనివాస్

ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే అందజేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకున్న జగన్ మేలును మరవకుండా రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. చంద్రబాబు హయాంలో జిల్లాకు ఒరిగిందేమీ లేదని, జగనన్న హయాంలో జిల్లాకే తలమానికమైన మూలపేట పోర్టుతో వలసలనివారణే కాకుండా ప్రత్యక్షంగా, పరోక్షంగా 50 వేల ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందన్నారు. దీంతో టెక్కలి నియోజకవర్గంలో ప్రతి నిరుద్యోగికి ఉపాధి అవకాశం కలుగుతుందని తెలిపారు. చేసిన మంచిని చెప్పే ధైర్యం లేని అచ్చెన్నాయుడు, రామ్మోహననాయుడు రౌడీయిజం, గుండాయిజం, రిగ్గింగ్‌లతో గెలుస్తున్నారని ఈసారి ఎన్నికల్లో వారికి ఘోరి కట్టడం తప్పదని జోస్యం చెప్పారు. ప్రజల్లో జగన్‌కు వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక రాళ్లతో దాడి చేయించారని.. అలాంటి వారిని ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గరలో ఉన్నాయని అన్నారు. చంద్రబాబు, అచ్చెన్నాయుడు చేసిన ఫిర్యాదుతో వలంటీర్లు సేవలు చేయకుండా ఒక్క నెల మాత్రమే ఆపగలిగారని.. తర్వాత వచ్చేది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ప్రచారంలో టెక్కలి నియోజకవర్గ పరిశీలకులు కాయల వెంకటరెడ్డి, నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, మండల పార్టీ అధ్యక్షుడు తమిరె ఫాల్గుణరావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి జద్యాడ జయరాం, నాయకులు యర్ర చక్రవర్తి, కురమాన బాలక్రిష్ణారావు, సువ్వారి వసంత్‌కుమార్, రేగల లక్ష్మీకాంతం, సంపతిరావు హేమ సుందరరాజుతో పాటు పంచాయతీ సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా

టెక్కలి: బూరగాం గ్రామ సచివాలయం పరిధిలో 17 మంది వలంటీర్లు సోమవారం మూకుమ్మడిగా రాజీనామాలు చేశారు. తమకు ప్రత్యేక గుర్తింపునిచ్చిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయడానికి తామంతా రాజీనామాలు చేసినట్లు వారు వెల్లడించారు. ఈ ఎన్నికల్లో టెక్కలి ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ విజయం కోసం సైనికుల్లా పనిచేస్తామన్నారు.

కోటబొమ్మాళి: నీలంపేట సచివాలయానికి చెందిన ఎనిమిది మంది వలంటీర్లు రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శికి అందజేశారు. తమపై టీడీపీ నాయకులు చేస్తున్న అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా రాజీనామా చేసినట్లు తెలిపారు.


టెక్కలి: బూరగాంలో రాజీనామా చేసిన వలంటీర్లు


కోటబొమ్మాళి: రాజీనామా పత్రాలను కార్యదర్శికి అందజేస్తున్న దృశ్యం